విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 11, నవంబర్ 2023

జగనన్న కాలనీలో నీటి సమస్య

నిలిచిన ఇంటి నిర్మాణాలు
గోడును పట్టించుకోని అధికారులు

మధ్యలోనే నిలిచిపోయిన ఇంటి నిర్మాణం

బేస్‌మెంట్‌లోనే నిలిచిపోయిన ఇంటి నిర్మాణం

నిరులేక వృధాగా మారిన నీటి ట్యాంకు

విశాలాంధ్ర- ప్యాపిలి : పట్టణంలోని జగనన్న కాలనీలో 3 నెలల నుంచి నీటి సమస్య తీవ్రంగా ఉంది. ప్రభుత్వం ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశాలు ఇస్తుంటే అయినా అధికారులు మాత్రం లబ్ధిదారులు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతుంటే అధికారులుమాత్రం చోద్యం చూస్తున్నారని ఇప్పటి వరకు కాలనీకి ఏ అధికారి రావడంలేదని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇంటి నిర్మాణాల కోసం కొంతమంది లబ్ధిదారులు కిలోమీటర్లు వెళ్లి నీళ్లు తెచ్చుకోలేక ఇంటి నిర్మాణ పనులను నిలిపివేశారు. జగనన్న కాలనీలో దాదాపు 500 ఇల్లు నిర్మాణంలో ఉన్నాయి. కొన్ని ఇల్లు బేస్మెంట్ లెవెల్, టాప్ లెవెల్ పనులు జరుగుతున్నాయి అయితే లబ్ధిదారులకు నీటి వసతి లేక పనులను నిలిపివేశారు. అయితే ప్రతి లభిదారునికి ఇంటి నిర్మాణం కొరకు ప్రభుత్వం రూ1.80 లక్షలు ఇస్తుంది. అయితే లబ్ధిదారులు నాలుగు నుంచి ఐదు లక్షల రూపాయల వరకు అప్పులు చేసి ఇల్లు కడదామంటే అధికారులు కాలనీకి నీటి వసతి లేక పోవడంతో వారి కళ నెరవేరలేదని లబ్ధిదారులువాపోతున్నారు. కాలనీలో రెండు కుటుంబాలు నివసిస్తున్నాయి. వారికి తాగు నీరు లేక ఇబ్బందులకు గురవు తున్నామని వారు కూడా ఇల్లు ఖాళీ చేసే పరిస్థితి ఏర్పడిందని అంతేకాకుండా కాలనీలో ఇంటి నిర్మాణము చేపట్టినప్పటి నుంచి నీటి సమస్య జటిలంగా ఉందని అంతేకాకుండా నీటిని కూడా డబ్బులతో కొంటున్నామని కావున తక్షణమే జిల్లా అధికారులు స్పందించి కాలనీకి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని పుష్కలంగా నీరు వస్తే ఇంటి నిర్మాణాలను చేపడతామని లబ్ధిదారులు అన్నారు. అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఉపాధ్యాయుల కొరత తీర్చలేకనే...!

విశాలాంధ్ర - నంద్యాల : ఉపాధ్యాయుల కొరత తీర్చలేక పని సర్దుబాటుతో సరిపెట్టాలని చూడడం సమంజసమా అని ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అజాం బేగ్, మౌలాలి ప్రశ్నించారు. ఎస్టీయు నంద్యాల జిల్లా కార్యాలయం నందు ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అజాం బేగ్, మౌలాలి మాట్లాడుతూ జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత కారణంగా ప్రస్తుతం పనిచేస్తున్న 11 మంది హిందీ పాఠశాల సహాయకులను, ఇద్దరు బయలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులను తాము పని చేస్తున్న పాఠశాలల్లో వారానికి నాలుగు రోజులు, మిగిలిన రెండు రోజులు పని సర్దుబాటుపై సుదూర ప్రాంతంలోని పాఠశాలకు నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు విడుదల చేశారని, ఇప్పటికే పాఠశాలల విలీనంతో మూడు నుంచి పది తరగతులకు ఉపాధ్యాయుల కొరత కారణంగా ఒక్కొక్క ఉపాధ్యాయుడు వారానికి దాదాపు 40 నుంచి 43 పీరియడ్ల భారం ఉన్నదని, మరీ ఇలాంటి పని సర్దుబాటు చేస్తే ఆ ఉపాధ్యాయుల భారం కూడా మిగిలిన ఉపాధ్యాయులపై పడి నాణ్యమైన చదువు విద్యార్థులకు ఎలా సాధ్యమవుతుందో అధికారులే గమనించా లన్నారు. కనుక ఇప్పటికైనా అధికారులు పని సర్దుబాటు సంబంధించిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాల్సిందిగా జిల్లా శాఖ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు రామచంద్రా రెడ్డి, సంజీవరెడ్డి, సుబ్బరాయుడు, నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ బీమా అందజేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నందికొట్కూరు : వైయస్సార్ బీమా పేదలకు ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో బ్రాహ్మణకొట్టుకూరుకు చెందిన పింజరి హుస్సేన్ లారీ డ్రైవర్ గా పనిచేస్తూ కర్ణాటక రాష్ట్రంలో వచ్చిన వరద నీటిలో కొట్టుకుపోయి మరణించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఆర్థర్ ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్ర సీఎం జగన్మోహన్‌రెడ్డితో చర్చించి రూ.2 లక్షల ఆర్థికసాయం అందించారు. శుక్రవారం ఆర్థిక సాయంచెక్కును మృతుని భార్య ఖాసింబి, మృతుని తల్లిదండ్రులకు ఆ గ్రామ వైసీపీ నాయకులు మద్దూరు హరి సర్వోత్తమ్‌రెడ్డి, యువ నాయకులు ఉదయ్ కిరణ్‌రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే ఆర్థర్ అందజేశారు. వీరితో పాటు గ్రామ నాయకులు రఘురెడ్డి, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్భాగాంధీ పాఠశాల తనిఖీ - డీఈవో

విశాలాంధ్ర - మిడుతూరు : మండల కేంద్రమైన మిడతూరు లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ మరియు ఏపీ మోడల్ స్కూల్‌ను నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థిని, విద్యార్థుల యొక్క పఠణా నైపుణ్యాలు పరీక్షించారు. అంతేకాక నాడు -నేడు పనుల పురోగతిని పరిశీలించారు. అలాగా డీజీ లాకర్ యాప్ ను ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనాథ్, ఎంఈఓ రామిరెడ్డి లక్ష్మీనారాయణ, శివ నాగిరెడ్డి, సీఆర్పీ రమణ తదితరులు పాల్గొన్నారు.

గడువులోగా మూడోవిడత భూ రీసర్వే పనులు పూర్తి చేయండి

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : మండలంలో ఆయా గ్రామాల్లో మూడో విడతలో చేపట్టిన భూ రీసర్వే పనులను వివాదాలకు తావు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని తహసీల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ సర్వే సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మండలంలోని తుమ్మలపెంట రెవెన్యూ గ్రామ పరిధిలో జరుగుతున్న భూ రీసర్వే పనులను డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మూడో విడతలో మండలంలోని కలవటాల బెలూన్ కోటపాడు తుమ్మలపెంట చెన్నంపల్లి బెలూన్ సింగవరం ఇటిక్యాల చింతలయపల్లి తదితర గ్రామాలలో సర్వే పనులను చేపట్టామని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఈనెల 20లోపు భూ సర్వే ను సర్వేయర్లు పూర్తి చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో 29,401.16 ఎకరాల్లో సర్వే నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వీరి వెంట మండల సర్వే సరిత, వీఆర్వో రవితేజ, గ్రామ సర్వేయర్లు సుధాకర్,ఆదిలక్ష్మి,రైతులు ఉన్నారు.

హాస్పటల్ ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వెలుగోడు : మండల కేంద్రమైన వెలుగోడులోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రోగులను ఆప్యాయంగా పలకరిస్తూ వారిని మెరుగైన వైద్యం అందించాలని డాక్టరు కు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ గతంలో కన్నా ఇప్పుడు ఏడుగురు స్పెషలిస్ట్ డాక్టర్లు ఉన్నారని, ఓపీ సంఖ్య పెరిగిందని తెలియజేశారు. మండలంలోని ప్రజలు ఏ వైద్యం కోసం అయిన ఏ ఇతర ఆసుపత్రులకు దూరంగా వెళ్ళే అవసరం లేకుండా ఇక్కడే మన ఆసుపత్రిలో అన్ని సేవలు అందిస్తున్నారని సహజ కాన్పులు మరియు సిజరింగ్ కూడా ఇక్కడే చేస్తున్నారని అన్నారు. రెండు రోజుల క్రితం ప్రసవించిన మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే తన సొంత నిధులతో వారికి ఆర్థికసాయం అందజేశారు. స్థానిక గాంధీనగర్‌లో వైసీపీనాయకులు భాష ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాయకుడిని ఎమ్మెల్యే పరామర్శించారు. వెలుగోడులో మదర్‌ఖాన్ పేటలోని మండల వైసీపీ నాయకులు కరిముల్లా గుండె సర్జరీ జరిగినందున తన స్వగృహానికి వెళ్లి ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు ప్రభాకరరెడ్డి, షంషీర్, తిరుపెమ్ రెడ్డి మండల నాయకులు పాల్గొన్నారు.

నేడే డయల్ యువర్ డీఎం

విశాలాంధ్ర -కోవెలకుంట్ల : ప్రజా రవాణా సమస్యలపై శనివారం ఉదయం 11 నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ తిరుపతయ్య శుక్రవారం తెలిపారు. కొవెలకుంట్ల డిపో పరిధిలో ఏవైనా సమస్యలు ఏవైనా ఉన్నట్ల యితే ఫిర్యాదులను 99592 25798 సెల్ నెంబర్‌కు తెలపాలన్నారు. ఈఅవకాశాన్ని డిపో పరిధిలోని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ తిరుపతయ్య కోరదమైనది.

పాఠశాలలో నాసా కిట్ల పంపిణీ

విశాలాంధ్ర- నందికొట్కూరు : స్థానిక శ్రీ చైతన్య పాఠశాల నందు అమెరికాలో నిర్వహించే స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ లో పాల్గొనే విద్యార్థులకు శుక్రవారం పాఠశాల ప్రిన్సిపల్ దీవ నాసా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నైపుణ్యం గల విద్య బృంద సహకారంతో విద్యార్థుల ప్రాజెక్టులను విజయ వంతంగా పూర్తి చేయాలన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిఏటా విద్యార్థులు నాసా ప్రాజెక్టుకు ఎంపిక అవుతున్నారన్నారు. ఈఏడాది కూడా రెండు ప్రాజెక్టులకు ఎంపిక అవడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచి క్రమశిక్షణతో విద్య నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత స్థాయిని చేరుకోవాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ ను కలిగి పరిశీలనాత్మక పద్ధతులను పెంపొందించు కోవాలని సూచించారు. ఈజీఎం సురేష్, ఆర్ఐ చౌదరి, కో-ఆర్డినేటర్ రమణ, అకాడమిక్ డీన్ ఉమామహేశ్వరరావు, నాసా ఇన్చార్జి భాష తదితరులు పాల్గొన్నారు.

ఎస్సార్బీసీ కుందు..వరిసాగు వద్దు



విశాలాంధ్ర - కోవెలకుంట్ల : ఎస్సార్ బీసీ కుందు లిఫ్ట్ పరివాహక ప్రాంత ఆయ కట్టు రైతులు వరి పంట సాగు చేయవద్దని ఏ.పి. ఇరిగేషన్ డెవల ప్మెంట్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ కర్రా గిరిజ తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కోవెలకుంట్ల మండలంలోని రైతులు ఎస్సార్ బీసీ కుందు లిఫ్ట్ పరివాహక ప్రాంత ఆయకట్టు ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వలన రిజర్వాయర్లలో నీటి లభ్యత ఆధారంగా గరిష్టంగా డిసెంబర్ 15 నుండి 31 వరకు వారబంది పద్ధతిలో నీటి విడుదల జరుగుతుందని తెలిపారు. మండల రైతులు రబీలో వరిపంట సాగు చేయవద్దని వ్యవసాయ శాఖ ద్వారా తెలిపారు. వరిపంట బదులు వీలైతే ఆరుతడి పంటలు మినుము, పెసర, కొర్ర లాంటివి సాగు చేసుకోవాలని వ్యవసాయశాఖ ద్వారా తెలిపారు.

వివాహానికి హాజరైన ఎమ్మెల్యే శిల్పా

విశాలాంధ్ర -ఆత్మకూరు రూరల్ : మండల పరిధిలోని ఎన్.ఎన్. తండా వైసీపీ నాయకులు శివ శంకర్ నాయక్ కోడలు, మాజీ ఎంపీపీ బాలజీ నాయక్ కూతురు వివాహ మహోత్సవానికి శుక్రవారం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి హాజరయ్యారు. అనంతరం నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జేసీయస్ కన్వీనర్, గ్రామ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కొళాయి కనెక్షన్ కలెక్టరే సరిచేయాలా...!

మండలస్థాయి అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

విశాలాంధ్ర -మిడుతూరు: గ్రామాల్లో జిల్లా కలెక్టర్ వచ్చి కొళాయి కనెక్షన్లు సరిచేయ్యాలా అంటూ సంబంధిత శాఖ అధికారులపై జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన మిడుతూరులోని స్థానిక వెలుగు కార్యాలయం ముందు జగనన్నకు చెబుదాం అనే స్పందన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగానే మండల పరిధిలోని ఆయా గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజల నుండి వినతులను కలెక్టర్ స్వీకరించారు. ముందుగా జిల్లా కలెక్టర్‌ను మిడుతూరు జడ్పీటీసీ యుగంధర్ రెడ్డి, ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శివరామకృష్ణారెడ్డి, పీరుసాహెబ్ పేట సింగిల్ విండో చైర్మన్ టి.నాగతులసిరెడ్డి, నాగలూటి సర్పంచ్ ఉషారాణి, ఎంపీడీవో, తహసీల్దార్ లు ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో కొళాయి కనెక్షన్లు కలెక్టరే చూడాలా అని సంబంధిత శాఖ అధికారులు ఏం చేస్తున్నట్లు స్పందనలో వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరిస్తే మా వరకు ఎందుకొస్తాయి. గ్రామాల్లో శానిటేషన్ ఎక్కడ వేసిన చెత్త అక్కడే రోడ్ల పైన కనబడుతుందని వాటి పట్ల దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఫ్రైడే -డ్రైడే ఎక్కడ జరుగుతుందని పంచాయతీరాజ్, వైద్యశాఖ అధికారులను అడుగుతూ మీరు ఆ కార్యక్రమంలో పాల్గొంటున్నారా ? అని నిల దీశారు. గ్రామాలలో రైతుల భూ సమస్యలు పరిష్కరించడంలో వీఆర్వోలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని భవిష్యత్తులో ఇలాగే కొన సాగితే వీఆర్వోలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నాలుగేళ్లుగా గ్రామాల్లో విఆర్వోలుగా పని చేస్తూ ఒక సమస్యను కూడా పరిష్కరించకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. వీటన్నింటిపై ఆర్డీవో ఎప్పటికప్పుడు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కిందిస్థాయి అధికారులు సక్రమంగా విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. స్పందనలో ప్రజల నుండి 117 ఫిర్యా దులు అందినట్లు డీఆర్వో తెలిపారు. వివిధ అభి వృద్ధి కార్యక్రమాలపై ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ప్రశ్నించగా మండల స్థాయి అధికారులు సమాధానం చెప్పలేక ఉక్కిరి బిక్కిరి అయ్యారు. డీఆర్వో పుల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా వ్యవసాయాధికారి మోహన్ రావు, ఆత్మకూరు ఆర్డీవో మిరియాల దాస్, నందికొట్కూరు సీడీపీవో కోటేశ్వరి, తహసీల్దార్ ప్రకాష్ బాబు, ఎంపీడీవో జి.నాగశేషాచలరెడ్డి, ఈవోఆర్డీ ఫక్రుద్దీన్, వ్యవసాయాధికారి ఎం.పీరునాయక్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోవుల సంరక్షణ బాధ్యతపై చర్యలు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణంలో గత కొన్ని నెలలుగా రోడ్లపై అడ్డంగా ఉంటున్న గోవులతోప్రజలు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు, ప్రమాదాల బారిన పడడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో గోవుల యజమానులు తీసుకెళ్లాలని మున్సిపల్ కమిషనర్, పోలీసు అధికారుల సమక్షంలో పలుమార్లు గోవుల యజమానులతో సమావేశం నిర్వహించి పరిస్థితిని తెలియజేసి హెచ్చరికలు చేశారు కూడా. అయితే గోవుల యజమానులు కొందరు గోవులను తీసుకువెళ్లి వారి సంరక్షణలో ఉంచుకోగా, 100కు పైగా గోవులు, గోవుల యజమానులు తీసుకువెళ్లకపోవడంతో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో తాత్కాలిక గోశాల ఏర్పాటు చేసి వాటి బాధ్యతను దాతల సహకారంతో చేపట్ట డం జరిగింది. ఎమ్మెల్యే శిల్పా గోవులు సంరక్షించే బాధ్యత, వాటిపై ఆసక్తి ఉన్న వారికి అప్పజెప్పాలన్న సంకల్పంతో బండిఆత్మకూరు మండలం లోని నెమళ్ళకుంట, నారపురెడ్డికుంట,నాయునిచెరువు గ్రామాల్లోని వారికి గోవుల సంరక్షణ బాధ్యతను అప్పగించారు. ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ సభ్యులు, మార్కెట్‌యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కార్యకర్త మృతికి నివాళులు

విశాలాంధ్ర - బనగానపల్లె: మండలం పరిధిలోని పలుకూరు సర్పంచ్ సుమలత అత్త దాసరి జయమ్మ గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకొన్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి శుక్రవారం మృతదేహం సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు జానుకు మనోధైర్యం నింపి, బాధిత కుటుంబానికి పార్టీ పరంగా అన్నివిధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సచివాల కన్వీనర్ వడ్డే వెంకటేష్ పాల్గొన్నారు.

నియమ నిబంధనలు పాటించని విద్యా సంస్థలు సీజ్ చేయాలి - ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-డోన్: నియోజకవర్గ కేంద్రమైన డోన్‌లో ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు లేకుండా విద్యా సంస్థలను నడుపుతూ, ప్రభుత్వ సెలవు రోజున నిర్వహిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు శశిధర్ రెడ్డి మాట్లాడుతూ "డోన్ పట్టణంలో ఉండే ప్రైవేటు విద్యా సంస్థలు(పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు)ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా ముత్తూట్ ఫైనాన్స్ లోను, హెూటల్ మీద, ఒకే భవనంలో డిగ్రీ, జూనియర్ కళాశాలలు నడుపుతూ ఇష్టారాజ్యాంగా విద్యాసంస్థలను నడుపుతున్నారని వారన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు సెలవుగా ప్రకటించిన రోజుల్లోనూ విద్యాసంస్థలను నడుపుతున్నారన్నారు. దీంతో విద్యార్థులకు సెలవులు అనేవి వారి మానసిక ఆనందం, మానసికవికాసం కోసం ఇస్తున్నప్పటికీ ఈ ప్రైవేట్ విద్యాసంస్థలు అవన్నీ పట్టించుకోకుండా కేవలం చదువును తయారు చేసే మిషన్స్ లాగా విద్యార్థులపైన ఒత్తిడి తీసుకొస్తూ, సెలవు రోజుల్లో కూడా విద్యాసంస్థలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ విద్యా సంస్థలపైన చర్యలు తీసుకోవాలని ఆర్‌ఐఓ, డిప్యూటీ ఈవో వారిని కోరితే, వాటిని పట్టించుకోకుండా మామూళ్ళ మత్తులో ఉండిపోతున్నారని వారు మండిపడ్డారని ఆరోపించారు. కావున ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపే విద్యాసంస్థల గుర్తింపును రద్దుచేసి, సీజ్ చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో అధికారుల ఆఫీస్ లను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిషోర్, మహేష్, సుదర్శన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

ఆళ్లగడ్డలో జనసేన జెండాను రెపరెపలాడిద్దాం..!

బాధ్యతగా పనిచేద్దాం.. జనసేనను ముందుకు తీసుకెళ్దాం..!!
నియోజకవర్గ జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నియోజకవర్గంలో జనసేన జెండాను గ్రామ గ్రామాన ఎగరవేసి పార్టీని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని నియోజకవర్గ జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి అన్నారు. ఇరిగెల సోదరులు జనసేన పార్టీలో చేరి శుక్రవారం ఆళ్లగడ్డకు రావడంతో శిరివెళ్ల వద్ద ఇరిగెల రాంపులారెడ్డితో పాటు సోదరులకు కార్యకర్తలు శుక్రవారం శిరివెళ్ల మెట్ట వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం సిరివెళ్ల నుంచి ఆళ్లగడ్డ వరకు మోటార్ సైకిళ్లతో భారీర్యాలీ చేపట్టారు. అనంతరం పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో తాలుకాస్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన ఇన్చార్జి చింతల సురేష్‌బాబుతో పాటు వివిధ తాలూకాల జనసేన ఇన్చార్జులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గంలో జనసేనను అభివృద్ధి చేసుకుందామన్నారు. అలాగే ప్రతి గ్రామంలో జనసేన జెండాను ఎగురవేద్దామని ఇరిగెల పిలుపునిచ్చారు. ఇక నుండి కార్యాలయంలో తాను 24 గంటలు అందుబాటులో ఉంటానని జనసైనికులు తనను ఎప్పుడైనా కలవవచ్చున్నారు. తాలూకాలో 35 ఏళ్లుగా రెండు వర్గాల పాలన నడిచిందన్నారు. గంగుల, భూమా కుటుంబాల రాజకీయం పలచన అయిపోయిందని.. కాలం మన వైపు చూస్తోందని ఇరిగెల అన్నారు. తెలుగుగంగ, కేసీ కెనాల్ కింద పంట కాలువలు లేకపోవడంతో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందడం లేదని ఇరిగెల అన్నారు. ప్రస్తుతం కాలువల్లో నీరు లేక పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఇటీవల బస్సుయాత్ర పేరిట ఉపముఖ్యమంత్రులు ఆళ్లగడ్డకు వచ్చిన కేసీ కాల్వ రైతులకు నీటిని సక్రమంగా అందించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వలేదన్నారు. పొలాలకు నీళ్లు లేక రైతులు కన్నీళ్లు పెడుతుంటే వీరు కనీసం వీరు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఆళ్లగడ్డ మార్కెట్ యార్డుకు ఎస్సీని చైర్మన్ చేసినప్పటికీ ఆయనకు పూర్తి పగ్గాలు ఇవ్వకుండా వైస్‌చైర్మన్ అన్ని తానై నడిపించాడని ఇరిగెల విమర్శించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలు, అన్యాయాలను సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోలేదన్నారు. ఎమ్మెల్యే దోపిడీకి అండగా నిలిచారన్నారు. ఆళ్లగడ్డ వైసీపీ నాయకులు మాతో పాటు వైసీపీలో చేరిన మా కార్యకర్తలను కూడా అవమానించారని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యే చేస్తున్న అక్రమాలను చూసే తాను వైసీపీని వీడానన్నారు. మా రాజకీయ అనుభవంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు చూసామని, నాయకులను చూసామని పవన్ కళ్యాణ్ లాంటి నిజాయితీ నిబద్ధత ఉన్న నాయకున్ని ఎప్పుడు చూడలేదన్నారు. నియోజకవర్గ సమస్యలపై తాము చేయబోయే పోరాటానికి పవన్ కళ్యాణ్ మద్దతుగా ఉంటారని హామీ ఇచ్చారన్నారు. భవిష్యత్తులో తమ నాయకత్వం మరింత బలోపేతం చేయాల్సిన అవశ్యకత కార్యకర్తలపై ఉందన్నారు. ఆళ్లగడ్డలో జనసేన జెండా ఎగరవేసేందుకు అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని ఇరిగెల రాంపుల్లారెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, విశ్వనాథరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జనసేన తాలూకా ఇంచార్జ్ మైలేరి మల్లయ్య, జున్ను ప్రసాద్‌రెడ్డి, పెసరవాయి చాంద్‌బాషా, దాదిరెడ్డి మధుసూదన్, మౌలాలి పాల్గొన్నారు.

AM గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్
A-74, నిజాముద్దీన్ ఈస్ట్, హుమాయూన్ టూంబ్, న్యూఢిల్లీ -110013, ఇండియా,
CIN-U40100DL2022PTC393980

బహిరంగ ప్రకటన

AM గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, దాని నమోదిత కార్యాలయం A-74, నిజాముద్దీన్ ఈస్ట్, హుమాయూన్ టూంబ్ న్యూ ఢిల్లీ - 110013, ఇండియా వద్ద కలిగి ఉండి దిగువ తెలిపిన ట్రాన్స్‌మిషన్ స్కీమ్స్ కోసం ప్రభుత్వంచే స్థాపించబడిన లేదా నిర్వహించబడిన లేదా ఆ విధంగా స్థాపించబడు లేదా నిర్వహించబడే టెలిగ్రాఫ్ అవసరార్థం టెలిగ్రాఫ్ లైన్స్ మరియు పోస్ట్ నెలకొల్పుటకు సంబంధించి భారతీయ టెలిగ్రాఫ్ చట్టం, 1885 క్రింద టెలిగ్రాఫ్ అథారిటీ కలిగి వున్న పనులు తగిన సమన్వయం కోసం అవసరమగు టెలిఫోనిక్ లేదా టెలిగ్రాఫిక్ కమ్యూనికేషన్స్ అవసరార్థం లేదా విద్యుత్‌శక్తి ట్రాన్స్‌మిషన్ కోసం ఎలక్ట్రిక్ లైన్స్ లేదా ఎలక్ట్రిక్ ప్లాంట్ స్థాపన కోసం మరియు ఆ తరువాత పనిచేయించుట, ఆపరేషన్ నిర్వహణ మరియు ఇతర పనులకు గాను సర్వే, నిర్మాణం, స్థాపన, తనిఖీ, నెలకొల్పుట మరియు ఇతర పనులు చేపట్టుటకు గాను విద్యుత్ చట్టం 2003లోని సెక్షన్ 164 క్రింద అన్ని అధికారములు తమకు సంక్రమింపచేయమని కోరుతూ భారత ప్రభుత్వానికి దరఖాస్తు చేయుటకు ఉద్దేశిస్తోంది.

అలమూరు మరియు కోడుమూరు గ్రామం వద్ద 989 MW హైబ్రీడ్ పవర్ ప్రాజెక్ట్ (675 MW సోలార్ మరియు 314 MW విండ్) యొక్క కాంట్రాక్టెడ్ సామర్థ్యం, 33 KV వోల్టేజ్ లెవల్ వద్ద సేకరింపబడిన సోలార్ మరియు విండ్ ఫార్మ్ నుండి విద్యుత్, తదుపరి 33/400 KV ఇంటర్నల్ పూలింగ్ సబ్‌స్టేషన్ వద్ద 400 KV లెవల్ వరకు పెంచేందుకు నిర్మించబడే పవర్ ఎవాక్యుయేషన్ / కనెక్టివిటీ సిస్టమ్ వివరాలు, ట్రాన్స్‌మిషన్ లైన్ ద్వారా 400KV సెంట్రల్ పూలింగ్ స్విచ్చింగ్ స్టేషన్ ద్వారామొత్తం విద్యుత్ తరలించబడుతుంది. తదుపరి 400 KV ట్రాన్స్‌మిషన్ లైన్ ద్వారా PGCIL గ్రిడ్ సబ్‌స్టేషన్ 400/765KV సబ్‌స్టేషన్ CPSS అనుసంధానం చేయబడుతోంది.

400KV S/C ట్రాన్స్‌మిషన్ లైన్(అలమూరు మరియు కోడుమూరు గ్రామం నుండి మొదలవుతుంది) సింగిల్ సర్క్యూట్ 400KV డబుల్ సర్క్యూట్ టవర్లపై సుమారు 25 కి.మీ & 50.5 కి.మీ. పొడవుతో గ్రీన్‌కో AP01 IREP ప్రైవేట్ లిమిటెడ్, కాల్వ వద్ద మరియు అనంతరం గ్రీన్‌కో AP01 IREP ప్రైవేట్ లిమిటెడ్ PGCIL కర్నూలు కొత్త 765/400 KV సబ్‌స్టేషన్‌ను సుమారు 12 కి.మీ.పొడవు గల స్ట్రంగ్ ట్రాన్స్‌మిషన్ లైన్

పైన పేర్కొన్న పవర్ ఎవాక్యుయేషన్/ కనెక్టివిటీ సిస్టమ్ ఫైల్ నెం.CTU/S/5/Conn 2200000012 డివిజన్ లెటర్ నెం.25-17/38/2023-పీజి తేది: 06 అక్టోబర్, 2023 ప్రకారం విద్యుత్ చట్టం 2003లోని సెక్షన్68(1) క్రింద ప్రభుత్వ ఆమోదమును ఇప్పటికే అందుకున్నది. పైన పేర్కొన్న పథకం క్రింద కవర్ చేయబడిన ట్రాన్స్‌మిషన్ లైన్ కనెక్టివిటీ సిస్టమ్ ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల మరియు కర్నూలు జిల్లాలోని దిగువ తెలిపిన గ్రామాలు పట్టణాలు మరియు నగరాల ద్వారా/ మీదుగా/ చుట్టూ మరియు మధ్యగా వెళుతుంది.

గ్రామాల పేర్లు	తహసీల్ /తాలూకా
కందికాయలపల్లి, బుగ్గనపల్లి, గోరుమానుకొండ వెంకటాపురం, చెన్నంశెట్టిపల్లి, సోమయాజులపల్లి కాలవ, కృష్ణాపురం, మాదుమలగుర్తి, బి.ఏరజడు, మన్నేగుంట, ఎస్.హెచ్.ఎర్రగుడి, గోరంట్ల, తాళ్ళగోకులపాడు, రామాపురం, లద్దగిరి, కొంగనపాడు మల్లెపల్లి, అలిగుండు, ఉల్లిందకొండ, ఎర్రకటువ, పులగుమ్మి, కలగొట్ల, ఉయ్యాలవాడ, ఉప్పలపాడు ఎన్.కొంతలపాడు, హుస్సేన్‌పురం	పాణ్యం, బేతంచర్ల ఓర్వకల్,కోడుమూరు క్రిష్ణగిరి, కల్లూరు, వెల్దుర్తి

రూట్ ఎలైన్‌మెంట్ కాపీ సంబంధించిన అధికారి కార్యాలయంలో లభించును. ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి రెండు నెలలలోగా ప్రతిపాదిత ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌పైన వ్రాతపూర్వకముగా అభిప్రాయాలు/ అభ్యర్థనలు చేసుకోవలసినదిగా ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వబడినది. తదుపరి వివరాలు మరియు స్పష్టీకరణల కోసం సంప్రదించండి

AM గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్
శ్రీ కృష్ణెందురాయ్ చౌదరి, సీనియర్ జనరల్ మేనేజర్, మైహోమ్ ట్విట్జా, 5వ అంతస్తు, ప్లాటు నెం.30/ఎ, సర్వేనెం.83/1రు, ఎపిఐఐసి నాలెడ్జ్ సిటీ ఆఫ్ రాయదుర్గ్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ - 500081
krishnenduroy.chowdhury@arcelormittal.com Ph: +91 9602099208

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, శనివారం 11,నవంబర్ 2023

జీవో 21,31 లను రద్దు చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: ఆటో కార్మికుల పాలిట శాపంగా ఉన్న జీవో నెంబర్ 21,31, లను తక్షణమే రద్దు చేయాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎస్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశం మాలింగ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో యూనియన్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వాహన మిత్ర పథకం ద్వారా ఆటో కార్మికులకు పదివేల రూపాయలు ఇస్తూ, మరో పక్క చలానాల రూపంలో 20వేల నుండి 30 వేల రూపాయల వరకు భారం పడే విధంగా జీవోలను తీసుకురావడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష,కార్యదర్శులు నెట్టికంటయ్య, రంగన్న,ఆటో యూనియన్ నాయకులు రమేష్, చంద్రశేఖర్ రెడ్డి,సంజీవ,మాలిక్‌భాష, పాల్గొన్నారు.

గ్రూప్ 1,2 పోస్టులు పెంచాలి

అభ్యర్థుల వయోపరిమితి 44 ఏళ్ళు చేయాలి : ఏఐవైఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 1,2 ఉద్యోగాల సంఖ్యను పెంచి నోటిఫికేషన్ ఇవ్వాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిఆర్‌భవన్ లో నగర ముఖ్య నాయకుల సమావేశం నగర అధ్యక్షులు బాబాయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న శ్రీనివాసులు బిసన్నలు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన సాగతిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాటినుండి నోటిఫికేషన్ లేకపోవడంతో చాలామంది అభ్యర్థుల వయో పరమతి మించిపోతుందని ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ లో వయోపరిమితిని 42 సంవత్సరాల నుండి 44 సంవత్సరాల పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలో లెక్చలర్ పోస్టులకు ఏపీ సెట్ పరీక్షను వెంటనే నిర్వహించాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ కోసం లోపాలు లేకుండా నోటిఫికేషన్ ఇవ్వాలని, కేవలం ఎన్నికల కోసం కాకుండా నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం ఆలోచించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆరు సంవత్సరాల నుంచి డీఎస్సీ నోటిఫికేషన్ రాలేదని ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ కూడా వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. యూనివర్సిటీలో భర్తీ చేస్తున్న అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకంలో రాజకీయ ప్రలోభలకు తావు లేకుండా , అవినీతి అక్రమాలు జరగకుండా పోస్టర్ పద్ధతి ప్రకారం భర్త కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు సూర్య, శ్రీకాంత్, రాజేంద్ర , మహేష్, చంద్రశేఖర్, శివ, అశోక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్ పాల్గొన్నారు.

సీపీఐ పార్టీ కార్యకలాపాలకు అంతరాయం కల్పించవద్దు

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : స్థానిక చాణిక్యపురి కాలనీ కేసి కెనాల్ వైపు రోడ్డు (సిపిఐ) చంద్ర రాజేశ్వరరావు భవన్‌వద్ద ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన పార్టీ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడుతుందని, అలాంటి నిర్ణయాన్ని తీసుకొని ఉంటే ఉపసంహరించుకోవాలని సిపిఐ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం మేయర్ చాంబర్‌లో బివై రామయ్యను సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు కె.జగన్నాథం,జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.ఎన్. రసూల్, ఎస్.మునెప్ప,నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శి ఎస్.చంద్ర శేఖర్, సి.మహేష్,వైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు కలిశారు. సిపిఐ కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్ లో విశాలాంధ్ర దినపత్రిక కార్యాలయం, మొదటి అంతస్తులో సీపీఐ కార్యాలయం ఉందని నాయకులు మేయర్ కు వివరించారు.ఎప్పుడు నుంచో పార్టీ కార్యాలయానికి కేసి కెనాల్ వైపు ఐరన్ మెట్లు ఉన్నాయని, ఇక్కడ కొత్తగా ఏమైనా నిర్మాణాలు చేపట్టినట్లయితే పార్టీ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడుతుందని మేయర్ కు వివరించారు. సిపిఐ కార్యాలయం దాటిన తర్వాత అవసరమైన స్థలం ఖాళీగా ఉందని అక్కడ నా ఖజానా స్టాల్స్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని మేయర్ కు నాయకులు సూచించారు.

వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : డివిజన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు సొంత బోనాలు ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సాబీర్ భాష డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్సన్ సైన్స్ కళాశాల గోల్డెన్ జూబ్లీ హాల్ లో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నాయరపు మౌర్యకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని, వలస కార్మికుల పిల్లల కోసం సీజనల్ హాస్టల్స్ ను ప్రారంభించాలని వినతి పత్రంలో పొందుపరిచారు.బీసీ, ఎస్సీ బాయ్స్ అండ్ గర్ల్స్ కళాశాల హాస్టల్స్ కు సొంత భవనాలు ఏర్పడి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 2700 ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మా న్యాయమైన కోరికల పరిష్కరించాలని పక్షంలో విద్యార్థులను సమకరించుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఎడ్యుకేషన్ సహాయ కార్యదర్శి మల్లికార్జున,వీరేష్,నరసింహ, శివ,నవీన్,బసవరాజు, వీరేంద్ర, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - దేవనకొండ : మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యా హ్న భోజన పథకాన్ని ఎత్తివేసి, విద్యార్థుల కడుపులు మాడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని, నాసిరకం వస్తువులను ఉపయోగించి,తూతుమంత్రంగా నూతన గదులను నిర్మించి,ప్రమాదకర స్థాయిలోకి నెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు .మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో ఇంటర్ పూర్తయిన గ్రామీణ ప్రాంత విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి, డిగ్రీ చదవాల్సి వస్తుందని అన్నారు. అనేక సార్లు అధికారులకు,ప్రజా ప్రతినిధులకు విన్నపించినప్పటికీ కూడా ఎలాంటి స్పందన లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రతినిధులు అధికారులు స్పందించాలన్నారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు రంగన్న, మండల అధ్యక్షులు మధు,మండల నాయకులు మల్లి,నరేష్ పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయెల్ మారణహోమాన్ని ఆపాలి

విశాలాంధ్ర-ఆదోని/ఆదోని రూరల్: ఆత్మ రక్షణ పేరట పాలసీనపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని శాంతియుతంగా సమస్యలు పరిష్కరించుకోవాలని పాలసీన ప్రజలకు సంఘీభావంగా వామ పక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ మైదానం నుంచి ర్యాలీగా వెళ్లి స్థానిక బీమాసు సర్కిల్ దగ్గర నిరసన తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి వామపక్ష పార్టీల సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, సిపిఎం మండల కార్యదర్శి లింగన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.అజయ్ బాబు,సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్దేశించి మాట్లాడారు.గాజాలో మహిళలకు,చిన్న పిల్లలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.అక్కడ అక్రమ వలసలె కాల్పులకు ప్రధాన సమస్యని 1967 కి ముందున్న సరిహద్దులు తూర్పు జెరూసలేం కేంద్రంగా పాలస్తీనా ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.పాలస్తీనా ప్రజలపై దాయాదుల దుహంకారాన్ని ఇజ్రాయేలు ప్రదర్శిస్తుందని పాలస్తీనా ప్రజలకు వామపక్ష పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఈరన్న,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు కుమారస్వామి, విజయ్,హర్షిత్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి వెంకన్న,జిల్లా సహాయ కార్యదర్శి ఓబి నాగరాజు , వైట్ భీమేష్ జిల్లా సమితి సభ్యులు షేక్షావలి సిపిఐ పార్టీ నాయకులు మెకానిక్ వలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సాబీర్ భాష,దస్తగిరి ఏఐవైఎఫ్ నాయకులు గిరి మలప్ప సిపిఎం పార్టీ నాయకులు రామంజి తదితరులు పాల్గొనడం జరిగింది.

పెద్దకడబూరు : పాలస్తీనాపై ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న మారణహోమాన్ని తక్షణమే ఆపాలంటూ శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో పెద్దకడబూరులోని స్థానిక వాల్మీకి సర్కిల్ నందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్ మాట్లాడుతూ పాలస్తీనా లోని గాజాపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో వేలాది మంది అమాయక ప్రజలు చనిపోతున్నారన్నారు. యుద్ధం వద్దు శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. యుద్ధంలో చనిపోయిన మృతులకు సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసప్ప,రంగస్వామి,కడబూరి,బడేసాబ్,లక్ష్మన్న,అర్జున్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : అమెరికా సామ్రాజ్యవాదానికి మోడి మద్దతు పాలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తున్న మరణకాండను ఆపి,పాలస్తీనాలో శాంతి చేకూర్చాలని, పాలస్తీనా ప్రజలకు మద్దతుగా జాతీయ వామపక్షల పార్టీల పిలుపులో భాగంగా ఎమ్మిగనూర్ పట్టణంలో సీపీఐ,సీపీఎమ్, సీపీఐ(ఎమ్ఎల్) న్యూ డెమొక్రసీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మండల కార్యాలయం నుండి నుండి ర్యాలీగా వెళ్లి యుద్ధం వద్దు శాంతి కావాలి, పాలస్తీనా పై యుద్ధాన్ని ఆపాలంటూ, సామ్రాజవాద అమెరికా విధానాలు నశించాలనీ పెద్ద ఎత్తున స్లొగన్స్ తో సోమప్ప సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీముల్లా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, సిపిఎం నాయకులు గోవిందు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు ఏసోపు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదుల విష వలయంలో పాలిస్తీన చిక్కుకుందని పాలస్తీనా ప్రజలపై యుద్ధాన్ని అపి శాంతి తోనే టెర్రరిజన్ని రూపుమాపగలమని, పాలస్తీనా ప్రజలను ఊచకోత కోస్తున్న ఇజ్రాయిల్ కు భారత ప్రభుత్వం మద్దతు పలకడం దారుణమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దాదావలి, జబ్బర్,వీరేష్, తిమ్మ గురుడు,రాజు,విజయేంద్ర,రాజీవ్, మల్లికార్జున గౌడ్, నరసింహులు, సుంకన్న, షరీఫ్,రోషన్,శాంతప్ప, తిమ్మయ్య,గోపాల్ రహిమాన్,ఆనంద్,సీపీఎమ్ నాయకులు రాముడు, అబ్దుల్లా, సిపిఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారుడికి నాణ్యమైన ఎండార్స్మెంట్ ఇవ్వండి

జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

విశాలాంధ్ర - ఆదోని : అర్జీదారుడికి అర్థమయ్యే రీతిలో పెట్టుకున్న అర్జీకి నాణ్యతతో కూడిన ఎండార్స్మెంట్ ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం నిర్వహణ లో భాగంగా ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లోని సిల్వర్ జూబ్లీ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక "జగనన్నకు చెబుదాం-స్పందన" కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ "జగనన్నకు చెబుదాం-స్పందన" కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు సంబంధిత అధికారులు ఎలా అంటే అలా ఎండార్స్మెంట్‌లు ఇవ్వకుండా ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఎండార్స్మెంట్ లు ఇవ్వాలని, రీ ఓపెన్ కేసుల శాతం తగ్గే అవకాశం ఉందన్నారు. అర్జీలలో రెవెన్యూకి సంబంధించి మిగులు భూమి, అడ్డంగల్ కరెక్షన్స్ లాంటి పరిష్కారమయ్యే చిన్న చిన్న సమస్యలకు కూడా అర్జీదారులు కర్నూలు జిల్లాకు వచ్చి అర్జీలు ఇస్తున్నారని,మీ పరిధిలో పరిష్కారం అయ్యే వాటికి పరిష్కారం చేయాలని,పరిష్కారం చేయలేని వాటికి ఎందుకు చేయలేకపోతున్నామో కూడా స్పష్టంగా ఎండార్స్మెంట్‌లో వివరించాలన్నారు. లబ్ధిదారులకు కేటాయించిన టిడ్కో ఇళ్ళలో 3 నెలలు నుండి కరెంట్ బిల్లులు కట్టలేదని వారి ఇళ్ళ వద్దకు వెళ్లి కరెంట్ కనెక్షన్ కట్ చేస్తున్నారని మీడియా ప్రతినిధులు స్పందనలో జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా అటువంటి సమస్యల పై తగిన చర్యలు తీసుకొని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతకు ముందు స్పందన అర్జీలు నమోదు చేసే కేంద్రాన్ని పరిశీలిస్తూ అర్జిదారుడు ఇచ్చిన అర్జీ కి సంబంధిత విభాగం కింద తప్పులు లేకుండా నమోదు చేయాలని ఎన్రోల్మెంట్ ఆపరేటర్లకు జాయింట్ కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, ఆదోని తహసిల్దార్ వెంకట లక్ష్మీ, ఆదోని మునిసిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఎంపిడిఓ గీత మూర్తి, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై స్పందించండి

విశాలాంధ్ర - హొలగుంద : మండలంలోని రైతుల సమస్యలపై వ్యవసాయ సిబ్బంది స్పందించాలని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక దళ్ ఆదేశించారు. మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ మల్లికార్జున అధ్యక్షతనలో శుక్రవారం సమావేశం జరిగింది. మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకల్ మాట్లాడుతూ రైతులకు రసాయనిక మందులు ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రాప్ బుకింగ్ చేసిన రైతులకు విధిగా రసీదులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అకాల వర్షానికి దెబ్బతిన్న వరి పంటపై చర్చించడం జరిగిందని అన్నారు. సమావేశంలో మండల సింగల్ విండో చైర్మన్ మల్లికార్జున వైకాపా నాయకుడు శేషప్ప ,ఎంపీఓలు, ఏఈఓ లు ఏ ఏలు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - ఆస్పరి : నాలుగున్నరేళ్ల కాలంలో రాజకీయ పార్టీలకు అతీతంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేసిన సంక్షేమ సారధి అయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే మళ్లీ పట్టం కట్టాలని జిల్లా కేడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, జడ్పీటిసి దొరబాబు, ఎంపీపీ సుంకర ఉమాదేవి భర్త రామాంజనేయులు, సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, జెసిఎస్ మండల కన్వీనర్ బసవరాజులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక గ్రామ సచివాలయ కేంద్రము - 2 లో 'ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల సమాచారం బోర్డును సర్పంచ్ మూలింటి రాధమ్మ చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎంతమందికి ఏ పథకం ద్వారా లబ్ధి పొందారో వాటన్నిటినీ బోర్డు నందు తెలియపరచామని ఆస్పరి గ్రామ సచివాలయం-2 సంబంధించి పలు పథకాలు ద్వారా లబ్ధిదారులకు ఇప్పటివరకు 20 కోట్లు రూపాయలు లబ్ది పొందారని వారు తెలిపారు.అనంతరం స్థానిక అంబేద్కర్ సర్కిల్లో వైయస్సార్సీపి పథకాన్ని మండల కన్వీనర్ పెద్దయ్య చేతులు మీదుగా జెండాను ఆవిష్కరించారు. ఆ తర్వాత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ప్రకాష్, తిమ్మప్ప, సొసైటీ సీఈఓ అశోక్, ఉప సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, కో కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, వైసీపీ నాయకులు కృష్ణారెడ్డి, నాయుడు, నాగన్న, ఎంపీడీవో మునెమ్మ,ఎంఈఓ రాజేంద్రప్రసాద్, డాక్టర్ బాలకృష్ణారెడ్డి,ఈఓఆర్డి నరసింహారెడ్డి,పంచాయితీ కార్యదర్శి జంప్లనాయక్, వివిధ శాఖల అధికారులు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, ఉద్యోగులు, వాలంటరీలు, పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధులు బహిష్కరణ

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : కర్నూల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శుక్రవారం జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగభూషణం నాయుడు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ జూనియర్ న్యాయవాదులు వై జయరాజు, ఓంకార్, రవికాంత్ ప్రసాద్, ఈశ్వర్ బాబు, తదితరులు మాట్లాడుతూ న్యాయవాదులు ఈనెల 13 నుంచి 18 వరకు విధులు బహిష్కరణకు పిలుపునిచ్చారు. ప్రతి పిటిషన్కు 20 రూపాయల స్టాంపును అతికించాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేంతవరకు పోరాటం ఆగదని వారు జనరల్ బాడీ సమావేశంలో తీర్మానించారు. ఈ ఉద్యమం మరి అంత ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.వి చక్రపాణి జూనియర్ సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సమాజానికి.. జూపూడి క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర - కర్నూలు : కావలిలో జరిగిన సామాజిక సాధికారిక బస్సు యాత్రలో బ్రాహ్మణ కులాన్ని కించపరుస్తూ మాట్లాడిన రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ, వైఎస్ఆర్ పార్టీ నేత జూపూడి ప్రభాకర్‌రావు తీరును కర్నూలు బ్రాహ్మణ సేవా సంక్షేమ మిత్ర మండలి అధ్యక్షుడు సందేల్ చంద్రశేఖర్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రజల మధ్య, రాష్ట్ర మంత్రులు, రాజ్యసభ సభ్యులు ఎమ్మెల్యేల సాక్షిగా.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఓ చెప్పుల దాకాణాదారుడైన ఓ బ్రాహ్మణ వ్యక్తికి బూట్లు, డ్రస్సులకు సంబంధించిన కాంట్రాక్టు ఇచ్చాడని, ఆ సదరు బ్రాహ్మణుడు ఊరికి దూరంగా ఉండే ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన మన పిల్లల కాళ్లు పట్టుకునేలా సీఎం చేశాడంటూ బ్రాహ్మణ జాతి మొత్తాన్ని అవమానించేలా మాట్లాడటం దారుణం అన్నారు. పవిత్రమైన అర్చక వృత్తిలో ఉండే బ్రాహ్మణ సమాజంపై జూపూడి అహంకారపూరితంగా మాట్లాడటం శోచనీయం అన్నారు. జూపూడి వెంటనే తన మాటలను వెనక్కు తీసుకుని.. క్షమాపణ చెప్పాలని కోరారు. కార్యక్రమంలో కర్నూలు బ్రాహ్మణ సేవా సంక్షేమ మిత్ర మండలి సభ్యులు శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

సబీరునిసా మరణం ఎస్టీయూ కి తీరని లోటు

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఎస్టియు సీనియర్ ఉపాధ్యాయులు సబీరునిసా అకాల మరణం ఎస్టియు ఉపాధ్యాయ సంఘానికి తీరని లోటని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి నాగరాజు,ఎస్‌టియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రవి,వీర చంద్రయాదవ్ తెలిపారు.విశాలాంధ్ర పత్రికతో ప్రకటన తెలియజేశారు. సబీరునిస ఉపాధ్యాయురాలు 1989లో ఉద్యోగ ప్రస్థానంలో చేరి విద్య బోధనలో అనేక మార్పులకు చొరవ చూపిస్తూ విద్యార్థుల ఎదుగుదలకు ఎంతో కృషి చేశారన్నారు. జిల్లా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయు రాలుగా అనేక అవార్డుల పొందాలని కొనియాడారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తలపెట్టిన అనేక కార్యక్రమాలకు ఆమె ముందుంటూ చురుకుగా పాల్గొని సందేశాత్మక మైనటువంటి ప్రసంగాలు ఇచ్చేవారని గుర్తు చేశారు. ఎస్టి ఉపాధ్యాయులు లోక్య నాయక్,రమేష్ నాయుడు,ప్రహ్లాద,ప్రసాద్, ఉరుకుందప్ప,రాజా సతీష్, సుధాకర్,కలిల్,జుబేర్ తదితరులు సబీరునిసా మృతి పట్ల సంతాపం తెలుపుతూ, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

రవీంద్ర విద్యార్థికి బంగారు పథకాలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్థానిక రవీంద్ర విద్యానికేతన్ స్కూల్లో చదువుతున్న వై.దేవ్ శ్రుత్ సాయి ఎస్జిఎఫ్ ఏపీ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ చాంపి యన్షిప్ 2023-2024 ఈత పోటీలలో మూడు బంగారు పథకాలు సాధించాడు. అండర్ 17 క్యాటగిరిలో 800 మీటర్స్ ఫ్రీ స్టైల్, 200 మీటర్స్ బ్రెస్ట్ స్ట్రోక్,200 మీటర్స్ ఇండివిడ్యువల్ మెడ్లీ లో పథకాలు సాధించాడు. మూడు బంగారు పతకాలు సాధించినందుకు గాను దేవ్ శ్రుత్ సాయి ఎస్ జి ఎఫ్ నేషనల్ ఛాంపియన్షిప్ 2023-2024కు ఎంపికయ్యాడు. సందర్భం గా శుక్రవారం స్కూల్లో అభినందన సభ ఏర్పాటు చేశారు. అభినందన సభలో చైర్మన్ జీ.వీ.ఎం మోహన్ కుమార్ మాట్లాడుతూ సాయిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను,ఉపాధ్యాయులను వారి కోచ్‌ని అభినందించారు. రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య మాట్లాడుతూ తమ విద్యాసం స్థలలో చదువుతున్న విద్యార్థులు ఆటల పోటీలలో జాతీయస్థాయిలో ఎంపికై తున్నందుకు తనకెంతో సంతోషంగా ఉందని,దీని ద్వారా తమ విద్యాసం స్థలు ఎల్లప్పుడూ ఆటలను ప్రోత్సహిస్తాయని తెలియజేశారు. అంతర్జాతీయ పోటీలలో తమ విద్యార్థులను చూడాలన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

ఓటర్ల జాబితా తయారీ పై ప్రతి ఇంటికి వెళ్లాలి

విశాలాంధ్ర - చిప్పగిరి : ఓటర్ల జాబితాలోని చేర్పులు మార్పులతో పాటు సవరణ పై ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబంలోనే ఓట్లపై వివరించాలని తాసిల్దార్ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన చిప్పగిరి తాసిల్దార్ కార్యాలయము నందు మండలంలోని ఆయా గ్రామాలకు సంబంధించిన బూత్ లెవెల్ అధికారులతో సమావేశమును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలోని చేర్పు మార్పు తొలగింపులపై ఆ కుటుంబ సభ్యులకు పూర్తిగా వివరించి ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్ జాబితా సవరణపై ఎలాంటి అలాతత్వం వహించకుండా ప్రతి ఇంటింటికి వెళ్లి నూతన ఓటర్ నమోదుకై ఫారం 6 ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. తొలగింపు ఓటర్ల పై ఆ కుటుంబ సభ్యుల నుండి మరణ ధ్రువీపత్రణము తీసుకొని తొలగించాలన్నారు. గ్రామాలలో బూతు లెవెల్ అధికారులు పర్యటిస్తున్నప్పుడు రాజకీయాలకు అతీతంగా ఓటర్లు నమోదు ప్రక్రియను చేపట్టాలన్నారు. గ్రామాలలో ఏవైనా సమస్యలు తలెత్తితే ఆ పోలింగ్ బూత్ కి సంబంధించిన ఏజెంట్లను సంప్రదించి సమస్యను పరిష్కరించాలన్నారు. ఓటర్ల జాబితా తయారీలో ఎలాంటి అవకతవకలు లేకుండా జాబితాను సిద్ధం చేయాలని బూత్ లెవెల్ అధికారులకు తెలియజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్ స్వామి,ఆయా గ్రామాల బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - దేవనకొండ : సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపినందుకే రాష్ట్రానికి సీఎం జగన్ అవసరమని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని శుక్రవారం దేవనకొండ పట్టణంలోని 2 వ సచివాలయం లో పరిధిలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ కు జగన్ మళ్ళీ ఎందుకు కావాలి అని కార్యక్రమం వైసీపీ మండలం కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున జడ్పీటిసి రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మళ్ళీ సీఎం జగనే ఎందుకు కావా లంటే నిర్వహించిన సమావేశంలో మలమల్లేశ్వర స్వామి దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ నాయకుడు చేయని విధంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముఖ్యమ oత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధితో ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఎన్నికలు దగ్గరికి వస్తున్న తరుణంలో జగనన్నే మళ్ళీ ముఖ్యమంత్రి ఎందుకు కావాలన్న అంశంపైన వైసీపీ కార్యకర్తలు, నాయకులు ఈ నాలుగన్నరేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని చెప్పేందుకు ప్రజల దగ్గరికి వెళ్ళడానికి సిద్ధపడుతున్న కార్యక్రమమన్నారు. 2019 ఎన్నికల్లో వైసీపీ మ్యానిఫెస్టో లో చెప్పిన హామీలన్నింటిలో ఏమేమి నెరవేర్చాము, ఏ ఇంటికి ఏయే సంక్షేమ పథకాలు అందాయి అని ధైర్యంగా ప్రతి గడప కు వెల్లుచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గౌరీదేవి, పంచాయతీ సెక్రటరీ అబ్బుల్ల రహిం వైసీపీ నాయుకులు ,శాంతి,సురేంద్ర రెడ్డి, కుమార్,రాజ రెడ్డి, పల్లేదొడ్డి చంద్ర ఎంపీటీసీ లు,సర్పంచులు కుంకునూరు సచివాలయ కన్వీనర్ మల్లికార్జున్ రెడ్డి గిత్త పరమేష్ , వాలంటరీలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

AM గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్

A-74, నిజాముద్దీన్ ఈస్ట్, హుమాయూన్ టూంబ్, న్యూఢిల్లీ -110013, ఇండియా,
CIN-U40100DL2022PTC393980

బహిరంగ ప్రకటన

AM గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, దాని నమోదిత కార్యాలయం A-74, నిజాముద్దీన్ ఈస్ట్, హుమాయూన్ టూంబ్ న్యూ ఢిల్లీ - 110013, ఇండియా వద్ద కలిగి ఉండి దిగువ తెలిపిన ట్రాన్స్‌మిషన్ స్కీమ్స్ కోసం ప్రభుత్వంచే స్థాపించబడిన లేదా నిర్వహించబడిన లేదా ఆ విధంగా స్థాపించబడు లేదా నిర్వహించబడే టెలిగ్రాఫ్ అవసరార్థం టెలిగ్రాఫ్ లైన్స్ మరియు పోస్ట్ నెలకొల్పుటకు సంబంధించి భారతీయ టెలిగ్రాఫ్ చట్టం, 1885 క్రింద టెలిగ్రాఫ్ అథారిటీ కలిగి వున్న పనులు తగిన సమన్వయం కోసం అవసరమగు టెలిఫోనిక్ లేదా టెలిగ్రాఫిక్ కమ్యూనికేషన్స్ అవసరార్థం లేదా విద్యుత్‌శక్తి ట్రాన్స్‌మిషన్ కోసం ఎలక్ట్రిక్ లైన్స్ లేదా ఎలక్ట్రిక్ ప్లాంట్ స్థాపన కోసం మరియు ఆ తరువాత పనిచేయించుట, ఆపరేషన్ నిర్వహణ మరియు ఇతర పనులకు గాను సర్వే, నిర్మాణం, స్థాపన, తనిఖీ, నెలకొల్పుట మరియు ఇతర పనుల చేపట్టుటకు గాను విద్యుత్ చట్టం 2003లోని సెక్షన్ 164 క్రింద అన్ని అధికారములు తమకు సంక్రమింపచేయమని కోరుతూ భారత ప్రభుత్వానికి దరఖాస్తు చేయుటకు ఉద్దేశిస్తోంది.

ఆలమూరు మరియు కోడుమూరు గ్రామం వద్ద 989 MW హైబ్రిడ్ పవర్ ప్రాజెక్ట్ (675 MW సోలార్ మరియు 314 MW విండ్) యొక్క కాంట్రాక్టెడ్ సామర్థ్యం, 33 KV వోల్టేజ్ లెవల్ వద్ద సేకరింపబడిన సోలార్ మరియు విండ్ ఫార్మ్స్ నుండి విద్యుత్, తదుపరి 33/400 KV ఇంటర్నల్ పూలింగ్ సబ్‌స్టేషన్ వద్ద 400 KV లెవల్ వరకు పెంచేందుకు నిర్మించబడే పవర్ ఎవాక్యుయేషన్ / కనెక్టివిటీ సిస్టమ్ వివరాలు. ట్రాన్స్‌మిషన్ లైన్ ద్వారా 400KV సెంట్రల్ పూలింగ్ స్విచ్చింగ్ స్టేషన్ ద్వారామొత్తం విద్యుత్ తరలించబడుతుంది. తదుపరి 400 KV ట్రాన్స్‌మిషన్ లైన్ ద్వారా PGCIL గ్రిడ్ సబ్‌స్టేషన్ 400/765KV సబ్‌స్టేషన్ CPSS అనుసంధానం చేయబడుతోంది.

400KV S/C ట్రాన్స్‌మిషన్ లైన్(ఆలమూరు మరియు కోడుమూరు గ్రామం నుండి మొదలవుతుంది) సింగిల్ సర్క్యూట్ 400KV డబుల్ సర్క్యూట్ టవర్లపై సుమారు 25 కి.మీ & 50.5 కి.మీ. పొడవులో గ్రీన్‌కో AP01 IREP ప్రైవేట్ లిమిటెడ్, కాల్వ వద్ద మరియు అనంతరం గ్రీన్‌కో AP01 IREP ప్రైవేట్ లిమిటెడ్ PGCIL కర్నూలు కొత్త 765/400 KV సబ్‌స్టేషన్‌ను సుమారు 12 కి.మీ.పొడవు గల ట్రంక్ ట్రాన్స్‌మిషన్ లైన్

పైన పేర్కొన్న పవర్ ఎవాక్యుయేషన్/ కనెక్టివిటీ సిస్టమ్ ఫైల్ నెం.CTU/S/5/Conn 2200000012 డివిజన్ లెటర్ నెం.25-17/38/2023-పిజి తేది: 06 అక్టోబర్, 2023 ప్రకారం విద్యుత్ చట్టం 2003లోని సెక్షన్68(1) క్రింద ప్రభుత్వ ఆమోదమును ఇప్పటికే అందుకున్నది. పైన పేర్కొన్న పథకం క్రింద కవర్ చేయబడిన ట్రాన్స్‌మిషన్ లైన్ కనెక్టివిటీ సిస్టమ్ ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల మరియు కర్నూలు జిల్లాలోని దిగువ తెలిపిన గ్రామాలు పట్టణాలు మరియు నగరాల ద్వారా/ మీదుగా/ చుట్టూ మరియు మధ్యగా వెళుతుంది.

గ్రామాల పేర్లు	తహశీల్ /తాలూకా
కందికాయలపల్లి, బుగ్గనపల్లి, గోరుమానుకొండ వెంకటాపురం, చెన్నంశెట్టిపల్లి, పోమయాజులపల్లి కాలువ, కృష్ణాపురం, మాదుమలగుర్తి, టి.గోకులపాడు, మన్నేగుంట, ఎస్.హెచ్.ఎర్రగుడి, గోరంట్ల, లాక్కసాగరం, రామాపురం, లద్దగిరి, కొంగనపాడు మద్దేపల్లి, అలిగుండు, ఒబ్బిండకొండ, ఎర్రకటున, పులగుమ్మి, కలగొట్ల, ఉయ్యాలవాడ, ఉప్పలపాడు ఎన్.కొంతలపాడు, హుస్సేన్‌పురం	పొణ్యం, బేతంచర్ల ఓర్వకల్,కోడుమూరు క్రిష్ణగిరి, కల్లూరు, వెల్దుర్తి

రూట్ ఎలైన్‌మెంట్ కాపీ సంబంధించిన అధికారి కార్యాలయంలో లభించును. ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి రెండు నెలలలోగా ప్రతిపాదిత ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌పైన వ్రాతపూర్వకముగా అభిప్రాయాలు/ అభ్యంతరాలు చేసుకోవలసినదిగా ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వబడినది. తదుపరి వివరాలు మరియు స్పష్టీకరణల కోసం సంప్రదించండి

AM గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్

శ్రీ కృష్ణెందురాయ్ చౌదరి, సీనియర్ జనరల్ మేనేజర్, మైహోమ్ ట్విట్జా, 5వ అంతస్తు, ప్లాటు నెం.30/ఎ, సర్వేనెం.83/1ఎ, ఎపిఐఐసి నాలెడ్జ్ సిటీ ఆఫ్ రాయదుర్గ్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ - 500081
krishnendurey.chowdhury@arcelormittal.com Ph: +91 9602099208

విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలు ప్రోత్సహించడానికి ఆచార్య కార్నివాల్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : విద్యార్థులకు వారి సృజనాత్మక సామర్థ్యాలను ప్రదర్శించడానికి అలాగే వారి వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడానికి వేదికను అందించడం లక్ష్యంగా ఆచార్య జూనియర్ కాలేజెస్ చేపట్టిన కార్నివాల్ విద్యార్థులకు ఒక ప్రత్యేకమైన అడుగు, తద్వారా వారు తమ ప్రతిభను మరియు ప్రతిభను ప్రదర్శించే చోట అవకాశాలు అందించబడతాయని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ ఏ.భార్గవతేజ చెప్పారు. శుక్రవారం కర్నూలు సంకల బాగ్ సోమిశెట్టి విశ్వక్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆచార్య జూనియర్ కాలేజెస్ కార్నివాల్ 2023 కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కర్నూల్ నగరపాలక సంస్థ కమిషనర్ ఏ. భార్గవ తేజ, లైఫ్ అండ్ బిజినెస్ కోచ్ వేణు కళ్యాణ్, ఆచార్య జూనియర్ కాలేజెస్ డైరెక్టర్ తులసిరామ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఐఐటి, జేఈఈ, నీట్ మెరిట్ విద్యార్థులకు కమిషనర్ ఏ.భార్గవతేజ మెమెంటోలు అందజేశారు. విద్యార్థి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. లైఫ్ అండ్ బిజినెస్ కోచ్ వేణు కళ్యాణ్ ఇచ్చిన ప్రసంగాన్ని విద్యార్థినీ విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. కాలేజెస్ డైరెక్టర్ తులసి రామ్ మాట్లాడుతూ ఆచార్య జూనియర్ కాలేజస్ స్థాపించి నాలుగు వసంతాలు పూర్తయిందని, ఈనాలుగేళ్లలో అత్యుత్తమ విలువలు, ఉత్తమ ఉపాధ్యాయులతో ఐఐటి, జేఈఈ, నీట్‌లలో అత్యధిక విద్యార్థులు సీట్లు సాధించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో విలువలతో కూడిన విద్యను అందిస్తూ అత్యుత్తమ ఫలితాలు అందిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు ప్రభుత్వ సంక్షేమం

విశాలాంధ్ర -చాగలమర్రి : గడపగడపకు సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కే దక్కుతుందని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చిన్న వంగలి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే గంగుల హాజరయ్యారు. ఎమ్మెల్యేకు సర్పంచ మౌలి భాష, ఎంపీటీసీ లక్ష్మిరెడ్డి, ఎంపీ వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ రామగురివిరెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైసీపీ నాయకులు సింగిల్‌విండో అధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, ఎంపీటీసీ పత్తి నారాయణ, శేషురమేష్, లక్ష్మి కాంతరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, పవన్, రామక్రిష్టారెడ్డి, రవిశంకర్ రెడ్డి, వెంకటరెడ్డి, వెంకట్రామిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, పామిలేటి, బయన్న, ఎంపీడీవో మహబూబ్‌దౌలా, డిటి విజయకుమార్, ఏవో రంగనేతాజి, ఏఈలు జగ్గయ్య, కొండారెడ్డి, షాజహాన్, షఫివుల్లా, ఏపీవో నిర్మల, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఇరిగెల రాంపుల్లారెడ్డికు ఘనస్వాగతం
భారీర్యాలీతో ఎదురేగి పూలవర్షం కురిపించిన శిరివెళ్ల జనసైనికులు

విశాలాంధ్ర - శిరివెళ్ల : సీనియర్ రాజకీయ నేత నియోజకవర్గ నాయకుడు ఇరిగెలరాంపుల్లారెడ్డి తన సోదరులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స మక్షంలో పార్టీలో చేరిన అనంతరం మొట్టమొదటి సారిగా శిరివెళ్లకు చేరుకున్నారు. జనసైనికులు యువకులు, ఇరుగెల రాంపుల్లారెడ్డి అభి మానులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై పూల వర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు. భారీ వాహన శ్రేణికి ద్విచక్ర వాహనాల ర్యాలీ జత కావడంతో వారి ఆనందాలకు అవదులు లేకుండా పోయింది. శిరివెళ్ల మెట్ట ప్రాంతం జైజనసేన.. జై ఇరిగెలా అంటూ ఉప్పొంగిన అభిమాన నినాదాలతో ప్రాంతం మారు మోగింది. మూడేళ్ల అనంతరం జనసేన కందువా కప్పుకొని బహిరంగంగా ప్రత్యక్ష రాజకీయ అరనేటం చేసిన ఇరిగెల రాంపుల్లారెడ్డి గారికి ప్రజల ప్రజల నుండి అభిమాన జల్లు కురి పించారు. శిరివెళ్ల మెట్ట జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు జన సైనికులు ఇరిగెల నినాదాలతో ర్యాలీతో కిక్కిరిసిపోయింది. ఇటీవల కాలంలో స్థానికంగా ఏ నాయకుడికి లభించని అభిమానం ఇరిగెలకు ఊహించని అనూహ్యంగా లభించిందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. హాజరైన జన సైనికులకు తన అభిమానులకు ఇరిగెల అభివాదం చేస్తూ కరచారం అందిస్తూ చిరునవ్వుతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రజల హర్షధ్వానాలతో జేజేలు అందుకున్నారు. జనసేన ముస్లిం మైనార్టీ మండల నాయకులు చాంద్‌భాష, లీగల్‌సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాగిరెడ్డి మధుసూదన్ రావు, మాలి భాష పెద్ద బాలయ్య వసుల నరేంద్రుడు, కట్టెల ఇబ్రహీ, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దొంగ ఓట్లపై అప్రమత్తంగా ఉండాలి - బీసీ

విశాలాంధ్ర -బనగానపల్లె: తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అధ్యక్షతన 'బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా మండలం క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లకు టెలిగ్రామ్ బాట్ గురించి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు. ఈ సందర్భంగా బిసి మాట్లాడుతూ దొంగ ఓట్లపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ దొంగ ఓట్లు రాబోయే ఎన్నికల్లో గెలుపోటముల్లో కీలక పాత్ర వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కె.వి.సుబ్బారెడ్డిలో ముందస్తు దీపావళి వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని కెవి సుబ్బారెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఓబన్న ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు దీపావళి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు చిన్నారులతో కలిసి పాఠశాల ఆవరణంలో దీపాలు వెలిగించి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఓబన్న విద్యార్థులకు దీపావళి పర్వదినం గురించి వివరించారు. అలాగే బాణసంచా కాల్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. దీపావళి పండుగ అంధకారాన్ని పారద్రోలి వెలుగును ప్రసాదిస్తుందన్నారు. అజ్ఞానాన్ని రూపుమాపి జ్ఞానాన్ని పెంపొందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర -చాగలమర్రి : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వృత్తి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పుస్తకాలను ప్రధానోపాధ్యాయుడు కోటయ్య శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 9,10 తరగతుల్లో ఐటి, ఎలక్ట్రానిక్స్‌లలో వృత్తివిద్యను అభ్యసిస్తున్న 80 మంది విద్యార్థులకు పుస్తకాలు అందజేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సమగ్రశిక్ష సంయుక్తంగా ఈపుస్తకాలను మంజూరు చేసిందన్నారు. శిక్షకులు బాలయ్య, మధురిమ, ఉపాధ్యా యులు ఐడికే శాస్త్రి, రవీంద్రారెడ్డి, మహబూబ్‌బాష, వెంకటరాముడు, జయన్న, ప్రవీణా కుమారి, పిడి దాదాపీర్, పిఈటి భారతి, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

రక్తహీనతను నివారించండి

విశాలాంధ్ర- బనగానపల్లె: టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని రవ్వలకొండా సమీపంలోని మోడల్‌స్కూల్ గర్ల్స్ హాస్టల్, మహాత్మజ్యోతి బాపులే గురుకులం హాస్టల్ మరియు బీసీ సంక్షేమ హాస్టల్స్‌ను శుక్రవారం నాడు టంగుటూరు ప్రాథమికఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శివ శంకరుడు పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కాలానుగుణంగా వచ్చేటువంటి రోగాల గురించి మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,సూచనలు, ఆరోగ్య సలహాలు ఇచ్చారు. అదే విధంగా పిల్లలకు రక్త హీనత గురించి తెలిపి వారికి అవసరం అయినటు వంటి టాబ్లెట్స్ ఇవ్వడం జరిగింది. ఎమ్ఎల్ పిహెచ్ రమేష్, ఏఎన్ఎం గ్రేసమ్మ, ఆశాలు, ప్రిన్సిపల్ రాఘవేంద్ర, హెల్త్‌కేర్ పర్సన్ స్లీవా, బీసీ బాలుర హాస్టల్ వార్డెన్ నాగేంద్రబాబు, మోడల్ హాస్టల్ వార్డెన్ పార్వతి ఆయా పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో బీసీవై జెండా ఎగరాలి

విశాలాంధ్ర- మిడుతూరు : నియోజకవర్గంలోని గ్రామాల్లో బిసీవై జెండా ఎగిరేలా కృషి చేయాలని నాయకులకు భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ అన్నారు. మండలం చెరుకుచెర్లకు రామచంద్ర యాదవ్ వచ్చిన సందర్భంగా శుక్రవారం జిల్లా బీసీవై సమన్వయ కర్త ఎస్.రఘురాముడు యాదవ్, వెలుగోడు మండల నాయకులు శ్రీనివాసులు, శివశంకర్, లోకేష్, రాఘవేంద్ర, రామసుబ్బయ్య, రంగస్వామి, శివుడులు కలిశారు. వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు.

టీడీపీ మాయ మాటలు నమ్మొద్దు

విశాలాంధ్ర- నందికొట్కూరు : తెలుగుదేశం పార్టీ నాయకుల మాయ మాటలు నమ్మవద్దని ప్రతిఒక్కరూ కృషిచేసి మళ్లీ వైయస్ జగన్మోహన్‌రెడ్డి నీ రాష్ట్రానికి ముఖ్యమంత్రినీ చేద్దామని వైసీపీ సీనియర్ నాయకులు అల్లూరు రవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వైసిపి మండల అధ్యక్షులు రవి యాదవ్, మండల జెసిఎస్ కన్వీనర్ ఓంకార్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఆదేశాల మేరకు అల్లూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే విషయంపై గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించి తెలియజేయడం జరిగింది.

నేడే హిందూ ధర్మ సమ్మేళనం

విశాలాంధ్ర - బనగానపల్లె: సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ ధర్మ సమ్మేళనం లో హిందూ సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా సమరసత సేవఫౌండేషన్ జిల్లా కన్వీనర్ మాధవరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ పోలీస్ స్టేషన్, పాత ఆంధ్రబ్యాంకు, సర్కిల్ ఆఫీస్, పాతబస్టాండ్, బ్రిడ్జి మీదుగా సుంకులమ్మ దేవాలయం నకు వెళ్లి అక్కడి నుండి బివి సుబ్బారెడ్డి ఫంక్షన్ హాల్‌కు చేరుకుని అక్కడ జరిగే హిందూ ధర్మ సమ్మేళనంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా తెలియజేశారు.

మండిగిరి పంచాయతీలో గడపగడప కార్యక్రమం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్మోహన్ రెడ్డి కి దక్కిందని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ తెలియజేశారు. శుక్రవారం మేజర్ గ్రామపంచాయతీ మండగిరి కాలనీలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డా.మధుసూదన్ గడప గడపకు తిరిగే క్రమంలో మండిగిరి ఇంచార్జి, మాజీ సర్పంచ్ శేషిరెడ్డి దగ్గరుండి చేసిన అభివృద్ధి, ప్రజలు పొందిన సంక్షేమ పథకాల గూర్చి క్లుప్తంగా వివరిస్తూ కార్యక్రమం సజావుగా కొనసాగింది. ప్రతిగడపలో సంక్షేమ పథకాల పొందిన కుటుంబాలను పరామర్శిస్తూ ఎంతో ఓపికతో, సహనంతో గడపగడప తిరగడాన్ని ప్రజలు ప్రతి గడప ముందు సన్మాన కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. శ్రీకృష్ణదేవరాయ పాఠశాలలో కరస్పాండెంట్ హుస్సేనప్ప విద్యార్థుల చేత పూల వర్షాన్ని కురిపిస్తూ ఘన స్వాగతం పలికి శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. పట్టణ సరిహద్దులో ఉన్న మేజర్ గ్రామపంచాయతీలో సమస్యలు లేని పంచాయతీగా తీర్చిదిద్దడమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అజెండాగా నిలిచిందన్నారు. అనంతరం సాయి ప్రసాద్ రెడ్డి, డాక్టర్ మధుసూదన్ మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ నాయకత్వంలో పార్టీలకు, వర్గాలకు, కుల మతాలకు అతీతంగా ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికలు పెట్టుబడి, పెత్తందారులకు, పేదలకు జరుగుతున్న యుద్ధమని ప్రజలు గమనించాలన్నారు. మరోసారి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని రాష్ట్రాన్ని విద్య, వైద్య, వ్యవసాయ, కార్మిక రంగాలతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాల వైపు అడుగులు వేయడం జరుగుతుందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి గడపగడప కార్యక్రమాన్ని నిర్వహించడంతో ప్రజలతో కలిసి మెలిసి మాట్లాడేటటువంటి భాగ్యాన్ని నాయకులకు దక్కిందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డికి అభివృద్ధి తప్ప మరొకటి లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బడాయి పంపాపతి, ఎస్సీ సెల్ నాయకులు కల్లుబోతుల సురేష్, నారాయణ, శ్రీలక్ష్మి, ఉల్లిగప్పలు పాల్గొన్నారు.

ఉభయ భాషలను గుర్తించకపోతే ఎలా..!

విశాలాంధ్ర - హెరాలగుంద : హెరాలగుంద జడ్పీ హైస్కూల్లో కన్నడ ఉర్దూ భాషలో విద్యార్థులు చదువుతున్నారని అయితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిబిఎస్ సిలబస్ లో కన్నడ ఉర్దూ భాషను గుర్తించకపోతే ఎలా అంటూ వైకాపా మండల కన్వీనర్ షఫీ ఉల్లా వైకాపా నాయకుడు ఈసా ,కన్నడ ఉపాధ్యాయ సంఘం నాయకులు దొడ్డబసప్ప ,శరణప్ప ,రమేష్ ,కన్నడ యువజన సంఘం నాయకులు ఉలుర్ రుద్ర గౌడ్ ,జే.బసవ ,జాంటి శివన్న గౌడ, గవి సిద్ద గౌడ్ ,శ్వేతా, కుసుమ ,శ్రీధర్శెట్టి ,మల్లి ,ఆతావున్న మహేష్ గౌడ్ ,వార్డ్ మెంబర్లు అమీద్ సుభాన్ అబ్దుల్ రహిమాన్లు, అధికారులపై మండిపడ్డారు. విద్యార్థులతో కలసి శుక్రవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ సిబిఎస్ సిలబస్ ప్రవేశపెట్టినందుకు స్వాగతిస్తున్నామని అయితే ఇందులో కన్నడ ఉర్దూ భాష లేదంటూ అధికారులు తిరస్కరించడం బాధాకరంగా ఉన్నదని అన్నారు. సిబిఎస్ సిలబస్ లో కన్నడ ఉర్దూ భాషకు తావు లేదంటూ హెడ్మాస్టర్ తేల్చి చెప్పడంతో ఆందోళనకారులు ఆగ్రహించారు. విద్యాభ్యాసంముగుస్తున్న తరుణంలో ఇంగ్లీష్ మాధ్యమాన్ని విద్యార్థులపై రుద్దడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కన్నడ ఉర్దూ భాషను తిరస్కరించడం పట్ల విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని ఆరోపించారు జిల్లాలోని సరిహద్దు మండలాల్లో కన్నడ ఉర్దూ భాషను ప్రజలు విద్యార్థులు అధికంగా మాట్లాడుతున్నారని అందువల్ల భాషాభిమానం ఎక్కువగా ఉన్నదని అన్నారు. సిబిఎస్ సిలబస్లో కేవలం తెలుగు మాత్రమే చదవాలనీ ఇతర భాషలకు స్థానం లేదంటూ అధికారులు ఆదేశాలు ఇవ్వడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ఎన్నో ఏళ్ల నుండి ఉభయ భాషలో చదువుతున్న విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమం లో చదవాలంటూ ఒత్తిడి తీసుకురావడం వల్ల విద్యార్థులు మానసికంగాకుంగిపోతున్నారని వాపోయారు. సిబిఎస్ సిలబస్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సి బిఎస్ సిలబస్ లో కన్నడ ఉర్దూ భాషలకు స్థానం కలిగించాలని అధికారులు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఉర్దూ కన్నడ భాషలను సిలబస్లో చేర్చాలంటూ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ కడవ ఆర్జెడి డీఈఓ రంగారెడ్డికి విద్యార్థుల తల్లిదండ్రులు వైకాపా నాయకులు వార్డు మెంబర్లు కన్నడ ఉపాధ్యాయ సంఘం నాయకులు కన్నడ యువక సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. సిబిఎస్ సిలబస్లో కన్నడ ఉర్దూకు స్థానం కల్పించకపోతే విద్యార్థులను పాఠశాలకు పంపించమని పాఠశాలను మూసివేయాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. హెడ్మాస్టర్ నజీర్ అహ్మద్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. కన్నడ ఉర్దూ భాషా విద్యార్థుల సమస్యను డీఈఓ దృష్టికి తీసుకెళ్తానని హెడ్మాస్టర్ నజీర్ అహ్మద్ స్పష్టం చేశారు.

రూ.500 కోట్లతో నగరాభివృద్ధి పనులు

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : నగరపాలక సంస్థలో రూ.500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మేయర్ బివై రామయ్య చెప్పారు. శుక్రవారం నగరపాలక కార్యాలయ సమావేశ భవనంలో కమిషనర్ ఏ.భార్గవ తేజతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు కర్నూలు అంటే ప్రత్యేక అభిమానమని, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల చొప్పున నిధులు ఇస్తే కర్నూలు నగరపాలక సంస్థలో మాత్రం సచివాలయానికి రూ.40 లక్షల చొప్పున నిధులు ఇచ్చారని మేయర్ తెలిపారు. ప్రజలకు ఆహ్లాదాన్ని ఇవ్వడంతో పాటు నగరానికి మరింతశోభ తెచ్చే విధంగా థీమ్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. యూజర్ చార్జీల వసూళ్లపై ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు 50 శాతం యూజర్ చార్జీలు తగ్గించినట్లు వెల్లడించారు. గతనెల చివరి వరకు తాగునీటిపై ఆందోళన ఉండేదని, వరుణుడు కరుణించి ఎగువ భాగంలో వర్షాలు పడడం వల్ల సుంకేసుల జలాశయానికి వరద నీరు వచ్చి చేరిందని, జనవరి చివరి వరకు తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. వేసవిలోనూ తాగునీటికి ఇబ్బంది లేకుండా గాజులు దిన్నె ప్రాజెక్టులో 1.5 టీఎంసీ నీటిని నిలువ చేసుకునే విధంగా ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి జలవనరుల శాఖకు ఆదేశాలిచ్చారని తెలిపారు. నదుల సంరక్షణ కూడా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగా నగరంలో 3 చోట్ల మురికినీటి శుద్ధి కేంద్రాలు పనులు చేపట్టామన్నారు. కమిషనర్ ఏ.భార్గవతేజ మాట్లాడుతూ జగనన్న సురక్ష, జగనన్న ఆరోగ్య సురక్ష, ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. నగరపాలక సంస్థలో ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా చేపట్టిన ప్రగతి నివేదికను కమిషనర్ వెల్లడించారు. అదరపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, ఎంహెచ్ఓ విశ్వేశ్వర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో చూపిస్తా..నాసత్తా ఏమిటో.. ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పెద్దకడబూరు : 2024 ఎన్నికల్లో తన సత్తా ఏమిటో తిక్కారెడ్డికి చూపిస్తానని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సవాల్ విసిరారు. శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక షాదీఖానాలో వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి హాజరయ్యారు. ముందుగా ఎస్సీ కాలనీ నుండి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ ఆవరణంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డు మెంబర్ గా గెలవని తిక్కారెడ్డి ఎమ్మెల్యేగా గెలుస్తాడా అని ఎద్దేవా చేశారు. తిక్కారెడ్డికి తమ కుటుంబం గురించి మాట్లాడే అర్హత లేదని, చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో నీరు చెట్టు నిధులను దిగమింగి, జన్మభూమి పేరుతో దోచుకున్నది తిక్కారెడ్డే అని విమర్శించారు. బీసీ నాయకుడైన మాధవరం రామిరెడ్డి కుమారుడు రామకృష్ణారెడ్డి పై తిక్కారెడ్డి రౌడీషీట్ కేసులు నమోదు చేయించడం వాస్తవం కాదా అని, బీసీల ద్రోహి అని ఆరోపించారు. నియోజకవర్గంలో వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు దాదాపు 1000 కోట్ల రూపాయలు బ్యాంకు ఖాతాల్లో తమ ప్రభుత్వం జమ చేసిందని, ఒక్క పెద్దకడబూరు మండల ప్రజలకే 190 కోట్ల రూపాయలు తమ ప్రభుత్వం లబ్ధి చేకూర్చిందన్నారు. నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా సంక్షేమం, అభివృద్ధి దిశగా దూసుకుపోతుందన్నారు. అయితే తిక్కారెడ్డికి గానీ, టిడిపి నాయకులకు గానీ ఇవన్నీ కనిపించవన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ మరోసారి అధికారం చేపట్టి, జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సచివాలయం - 2 లో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన సంఖ్య, లబ్ధిదారులకు లభించిన మొత్తం వివరాలను తెలిపె బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, జెడ్పిటిసి సభ్యులు జాము రాజేశ్వరి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, మాజీ ఎంపిపి రఘురామ్, సచివాలయ మండల కన్వీనర్ రవిచంద్రా రెడ్డి, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, ఉప సర్పంచ్ విజయేంద్ర రెడ్డి, నాయకులు గజేంద్రరెడ్డి, పూజారి ఈరన్న, వెంకటేశ్వర రెడ్డి, శివరామిరెడ్డి, నవీన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు షేర్ ఖాన్ పటేల్, చంద్రశేఖర్, ముక్కరన్న, అర్లప్ప, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే..!

విశాలాంధ్ర -బనగానపల్లె: నియోజకవర్గ కేంద్రమైన బనగానపల్లెలోని 4వ గ్రామ సచివాలయ ఆవరణలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంనియోజకవర్గ వైసీపీ యువ నాయకులు కాటసాని ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని 4వ గ్రామ సచివాలయ పరిధిలో ప్రజలకు లబ్ధి పొందిన సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరించి వైసీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివ రామయ్య, సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, జడ్పిటిసి సుబ్బలక్ష్మమ్మ, సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, ఖలీల్, అబ్దుల్ ఖైర్, భానుముక్కల సహకార పరపతి సంఘం అధ్యక్షుడు నీలి శ్రీనివాసులు, మండలం కన్వీనర్ సన్నల జనార్దన్ రెడ్డి, అబ్దుల్ ఫైజ్, అత్తర్ జాహిద్ హుస్సేన్, అనిల్, సురేష్, ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గృహ సారథులు, వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫాతిమా పాఠశాలలో దీపావళి రంగవల్లులు

విశాలాంధ్ర -చిప్పగిరి : మూడు రోజులు దీపావళిని సెలవులను గుర్తించి ముందుగానే ఫాతిమా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో దీపావళి రంగవల్లులు విద్యార్థులచే రంగులు వేవించారు. శుక్రవారం మండల కేంద్రమైన చిప్పగిరిలోని ఫాతిమా ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు ప్రధాన ఉపాధ్యాయురాలు అజిత ఆధ్వర్యంలో దీపావళి రంగవల్లి కార్యక్రమాన్ని నిర్వహించారు. మాట్లాడుతూ పాఠశాలలకు దీపావళి సందర్భంగా మూడు రోజులు తెలుగు దినంగా ప్రకటించడంతో పాఠశాల విద్యార్థుల సమక్షంలో దీపావళి రంగవల్లి వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు.

14న మండల సర్వసభ సమావేశం

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : కల్లూరు మండల సర్వసభ సమావేశం ఈనెల 14న నిర్వహిస్తున్నట్లు మండల అధికారి రమణమూర్తి శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, హాజరుకావాలని తెలిపారు. ఈ సర్వసభ సమావేశానికి ముఖ్య అతిథిగా పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు.

సీఎం జగన్‌తోనే సమ న్యాయం

విశాలాంధ్ర - పత్తికొండ : సీఎం జగన్ తోనే అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరిగిందని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తెలిపారు. శుక్రవారం సచివాలయం -2 పరిధిలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన వారిని కలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ నాలుగున్నర ఏళ్ల పాలనా కాలంలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందించడం జరిగిందని, 2024 ఎన్నికలలో కూడా రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకునేందుకు కృషి చేద్దామన్నారు. అనంతరం తేరుబజార్ కూడలిలో వైసీపీ జెండాను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ దీపిక, ఎంపీపీ నారాయణ దాసు, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, మాజీ సర్పంచ్ సోమశేఖర్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగడు, మండల కన్వీనర్ కారం నాగరాజు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టిప్పు సుల్తాన్ 274వ జయంతి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల అల్ మదద్ కంప్యూటర్ సెంటర్ నందు భారతదేశ తొలి స్వాతంత్ర సమరయోధుడు మైసూర్ పులి షహీద్ టిప్పు సుల్తాన్ 274వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ రహీమ్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ సలాముల్లా, కో-ఆప్షన్ మెంబర్ సుబ్రమణ్యం, ఉర్దూటీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ అజీజ్ లు హాజరై విద్యార్థులకు టిప్పు సుల్తాన్ ధైర్య సాహసాలు వివరించారు. అనంతరం వ్యాసరచన పోటీలో పాల్గొన్న విజేతలకు అతిథుల చేతుల మీదుగా మేమెంటోలు, బహుమతులు అందజేశారు.

హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర -బనగానపల్లె : నియోజకవర్గ కేంద్రమైన బనగానపల్లెలోని జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఆర్.జానకి పై వచ్చిన ఆరోపణలపై విచారణ చేసి తగుచర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఏం.మధుసూదన్ రావు అధికారులను కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. జానకి పదవ తరగతి విద్యార్థులతో బి. మాధవస్వామిని విద్యార్థులను అసభ్య పదజాలంతో దూషించారని ఆరోపించారు. డీఈవో విచారణ చేసి తగుచర్యలు తీసుకోవాలని కోరారు.

తప్పుడు పాసు పుస్తకాలు సృష్టించిన వారిపై..

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : మా పూర్వీకులం నుండి మావరకు సంక్రమించిన వీరబ్రహ్మం ఆయుర్వేద పీఠం ఆస్తులను కాపాడాలని, తప్పుడు పాసు పుస్తకాలను సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని వీరబ్రహ్మం మఠం ప్రస్తుత 5 వ పీఠాధిపతి అశోక్ కుమార్ ఉన్నతాధికారులను కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మా పూర్వీకుల నుండి సంక్రమించిన భూములు రుద్రవరం మండలంలోని నరసాపురం సర్వే నెంబర్ 316 ఖాతా నెంబర్ 599లో 4.57 ఎకరాలు ఉందన్నారు. భూమికి మఠం అశోక్ కుమార్ పేరుతో పట్టాదారుని పాసు పుస్తకం, రికార్డు ఉందన్నారు. మా పూర్వీకుల ద్వారా సంక్రమించిన భూములను కాజేయాలన్నా దురుద్దేశంతో కడప కందిమల్లయ్య పల్లె కాలజ్ఞాన మేనేజ్మెంట్ వారు నకిలీ పాసుపుస్తకాలు సృష్టించారని, అను భవంలో ఉన్నట్లు హక్కు రికార్డులు సృష్టించారన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఈనెల 14 నుంచి జరిగే జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పాఠకులు, బుక్స్ ప్రియులు జయప్రదం చేయాలని గ్రంథాలయాధికారిణి సుజాత కోరారు. శుక్రవారం లైబ్రరీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆమె మాట్లాడారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను సందర్భంగా 14న చాచా నెహ్రూ జయంతి పురస్కరించుకొని చిన్నపిల్లల చేత వేషధారణ దుస్తులు ఫ్యాషన్ షో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 15న పుస్తక ప్రదర్శన, స్వాతంత్ర కథలు, పుస్తకాల ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 16న స్వాతంత్ర స్వాతంత్ర యోధులపై ప్రముఖుల ప్రసంగం ఉంటుందన్నారు. 17న భారత స్వతంత్ర ఉద్యమం, కవి సమ్మేళనం నిర్వహిస్తామన్నారు. 18న విద్యార్థులకు స్వాతంత్ర యోధుల పట్ల కాంపిటీషన్ పోటీ నిర్వహించడం జరుగుతుందన్నారు. 19న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా స్వాతంత్రంలో పోరాటం చేసిన మహిళల పాత్రపై పోటీలు ఉంటాయన్నారు. 20న స్వియా పట్టణం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన, వకృత్వ, ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని మేధాశక్తిని పెంపొందించుకోవాలని తెలియజేశారు.